శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## 8 లక్షల డబ్బుతో శ్రీవాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారికి అలంకారం



**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ఉభయకర్తలు 8 లక్షల రూపాయాలతో అ లంకారం నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అమ్మ వారి సన్నిధిని నోట్లతో అత్యంత సుంద రంగా అలంకరించారు. పెద్దఎత్తున అమ్మవారిని మహిళలు దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా మహాలక్ష్మి ఈవెంట్స్ వారిచే సాంప్రదాయ నృత్య ప్రదర్శన,హాస్యవల్లరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా యినుగూరు బాలయ్య, యినుగూరు రమణయ్య, యినుగూరు సుబ్బా రావు,యినుగూరు శ్రీనివాసులు, యినుగూరు సుబ్బారావు, కాకరపర్తి ప్రభాకర్, బలభద్రమల్లికార్జున వరప్రసాద్, శ్రీరాం లక్ష్మీ నరసిం హులు, గునుపూటి వెంకటరామయ్య, అచ్యుత్ వెంకట సుబ్రహ్మణ్యం ,కోట లక్ష్మీనారాయణ,మురారిశెట్టి వెంకట నీవన్ వ్యవహరించారు.

## ఇతర రాష్ట్రాల పురసేవల అధ్యయనంలో నెల్లూరు కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 8, ప్రభాత వార్త :** దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న పురపాలక సేవలను అధ్యయనం చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందిం చుటకు గాను నివేదిక అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల బృందంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎమ్.సూర్యతేజ మంగళవారం పాల్గొన్నారు."బెస్ట్ ప్రాక్టీసెస్ ఆధర్ స్టేట్స్" ఈ కార్యక్రమంలో భాగంగా నుంచి జరుగుతున్న ఈ అధ్యయన బృందంలో సభ్యునిగా ఆయన తమిళనాడు,కేరళ రాష్ట్రాలలోని ఆదర్శ కార్పొరేషన్లు,మున్సిపాలిటీలను సందర్శించనున్నారు.ఆయా పట్టణ పురపాలికలలో తాగునీటి సరఫరా,వ్యర్థాల సేకరణ,రోడ్డు,డ్రైను కాలువలు,భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్లు, ప్లానుల మంజూరు,ఇతర మౌళిక సదుపాయాల నిర్వహణలతో పాటు పన్నుల వసూళ్ళ విధానాలను 5 రోజుల పాటు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**మర్రిపాడు, అక్టోబర్8ప్రభాతవార్త :** మం డలంలోని పొంగూరు లో స్థానిక సర్పంచ్ అన్నవరపు రమణమ్మ-రామిరెడ్డిల మనుమ రాలు, మండల వైసిపి నాయకుడు ఉల్లగంటి శ్రీనివాసులురెడ్డి కుమార్తె కు ఇటీవల వివాహం జరగ్గా ఆ దంపతులను ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆశీర్వదించారు. మంగళవారం పొంగూరు గ్రామంలోని శ్రీనివాసులరెడ్డికి నివాసానికి వెళ్ళిన మేకపాటి విక్రమ్‌రెడ్డి నూతన వధూవరులు వెంకటసుప్రజ, ఉమామహేశ్వర్‌రెడ్డిలను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, మండల యూత్ నాయకులు జి.నారాయణస్వామి, వైసిపి నాయకకులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పంట పొలాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ శ్రీ పూజ



**వరికుంటపాడు,అక్టోబర్ 8,ప్రభాతవార్త :** ఖరీఫ్ 2024 సీజన్లో ఈ క్రాఫ్ లో పంట నమోదు చేసుకున్న పంట పొలాలను కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మంగళవారం తనిఖీ చేశారు.మంగళవారం మండలంలోని గువ్వాడి రెవిన్యూ పరిధిలోని పంట పొలాలను ఆమె సందర్శించారు.ఈ క్రాఫ్ పంట నమోదు ప్రక్రియ తుది దశకు చేరడంతో పంట నమోదులో ఏమైన తప్పొప్పులు జరిగాయా ,పంట నమోదులో ఉన్న పంట సాగులో ఉందా లేదా అని ఆమె పరిశీలించారు.రికార్డులను పరిశీలించారు.అనంతరం తహాశీల్దార్ కార్యాలయంను ఆమె తనిఖీ చేశారు. ఈ కార్యక్రమములో తహాశీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఉదయగిరి మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు నాయక్, విఆర్ఓ ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు హరినాథ్, ఆదిత్య, సర్వేయర్ రేణుక రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులు దేవినేని, రఘునాథ్‌రెడ్డిలను కలిసిన మాలేపాటి



**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, పల్లె రఘునాథ్‌రెడ్డి లను మంగళగిరిలో టిడిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రాజకీయాలపై చర్చించుకున్నారు. మాలేపాటితో పాటు టిడిపి నేత కంచర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలికి నెక్లెస్ అందజేత



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త** ఇరుగాళమ్మ దేవస్థానం వద్ద నెక్లెస్‌ను పోగొట్టుకున్న బాధితురాలి ఫిర్యాదు మేరకు సత్వరమే స్పందించిన చిన్నబజార్ పోలీసులు పోగొట్టుకున్న నెక్లెస్‌ను తిరిగి అప్పగించి అందరి మన్ననలు పొందారు. వివరాల్లోకి వెళితే.. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం నందు పోగొట్టకున్నట్లు స్థానిక మూలపేటకు చెందిన ఓ మహిళ చిన్న బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సిఐ చిట్టెం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన క్రైమ్ పార్టీ సిబ్బంది సాంకేతికత ఆధారంగా శోధించి, నగ దొరికిన వ్యక్తిని గుర్తించి చాకచక్యంగా పట్టణంలో అతని ఆచూకీ కనుగొని నెక్లెస్‌ను రికవరీ చేయగలిగారు. అనంతరం బాధితురాలికి అందించడంతో ఆమె కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. చిన్న బజార్ పోలీసులను సత్వర చొరవతో తమకు అందిందని బాధితురాలితో పాటు ఆమె బంధువులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రైం పార్టీ సిబ్బంది సేవలను అభినందిస్తూ ఈ సరన్నావరాత్రుల బందోబస్త్ నిర్వహిస్తున్న క్రైమ్ టీమ్‌లు, బందోబస్తు సిబ్బంది మరింత అప్రమత్తంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పేర్కొన్నారు. భక్తులు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి సూచించారు.

## వాకాటి ఫిర్యాదుపై దర్యాప్తు ముమ్మరం

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త** మాజీ ఎమ్మెల్యే వాకాటి నారాయణరెడ్డిని సిబిఐ అధికారుల పేరుతో రూ. 15 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తూ మానసిక క్షభకు గురిచేసిన కేసులో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు నెల్లూరు పోలీసులు తెలిపారు. వాకాటి బ్యాంక్ అకౌంట్ ద్వారా అక్రమ లావాదేవీలు జరిగాయంటూ కొందరు సైబర్ నేరగాళ్ల పోలీసుల వేషధారణలో వాకాటి నారాయణరెడ్డికి ఫోన్ చేసి వేధించిన సంఘటనపై సోమవారం రాత్రి ఫిర్యాదు అందుకున్న నెల్లూరు వేదయపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పి కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఈ కేసు పై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు వేదాయపాలెం ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు తెలిపారు.

## బండాసురవధ అలంకారంలో జొన్నవాడ కామాక్షితాయి



**బుచ్చి అక్టోబర్ 8 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న శరన్న వరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారు బండాసురవధ అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు పెద్దఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు. ఈకార్య క్రమానికి ఉభయకర్త లుగా వారణాసి వెంకట శివ గంగాప్రసాద్, అరుణాదేవి వ్యవహారించారు. ఆలయ ఇఒ ఆర్యభూమి శ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

## పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాల నిర్వహణ పై వీడియో కాన్ఫిరెన్స్



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఈ నెల 14వ తేదీ నుండి 21వ తేది వరకు పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాన్ అధికారులు ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయం నుండి పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాలను ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో చేపట్టాలని సూచించారు. పల్లె పండుగ సందర్భంగా రాష్ట్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చెక్‌డ్యాములు, వాటర్ షెడ్లు, నీటి కుంటలు, సిమెంట్ రోడ్లు, సిమెంట్ డ్రైన్లు, పంటకాలువలకు సంబంధించిన పనులను చేపట్టాలన్నారు. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు జాతీయ ఉపాధి హామీ నిదులతో పనులు చేపట్టాలన్నారు. పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాల్లో జాతీయ ఉపాధి హామీ పనులతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేపట్టే పనులన్నీ కూడా నాణ్యతతో చేపట్టాలని ఆయన సూచించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన పనులన్నీ కూడా జనవరి నాటికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పల్లె పండుగ పంచాయితీ రాజ్ వారోత్సవాలు కార్యక్రమాల్లో చేపట్టే పనులన్నింటిని కూడా గ్రామ పంచాయితీలో ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నెల్లూరు కలెక్టరేట్ నుండి వీడియా కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ జిల్లాలో పల్లె పండుగ పంచాయితీరాజ్ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 21వ తేది వరకు నిర్వహించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 57.73 కోట్ల రూపాయిలతో ఒక వెయ్యి తొమ్మిది పనులు చేపట్టడానికి చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు. జిల్లాలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో పనులు చేపట్టడానికి, ఇసుక, సిమెంట్ కొరతలేదని ఆయన చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులన్నీ జనవరి నాటికి పూర్తి చేస్తామని ఆయన తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ గంగాభవాని, పంచాయితీ రాజ్ ఎస్‌ఇ అశోక్, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్‌ఇ వెంకటరమణ, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఈవో మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చర్యలు తీస్కోండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 8, ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్‌లో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండింగ్‌లో వున్నట్లు డిటిసి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ రహదారిపై ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని, హైవే ఎంట్రన్స్, ఎగ్జిట్స్ పాయింట్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహనదారులు హెల్మెట్లు ధరించేలా చూడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి వాహనదారులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్స్ పాయింట్లు వద్ద సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖ కూడళ్ల వద్ద హోర్డింగ్‌లు, బ్యానర్లు లేకుండా చూడాలని ఎవరైనా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లలో అవసరమైన చోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అన్ని చోట్ల లైట్లు తప్పకుండా పనిచేసేలా చూడాలన్నారు. వాహనదారులు విశ్రాంతి తీసుకునేలా హైవే పై ఎంపిక చేసిన ప్రదేశాల్లో 5 నుంచి 10 ఎకరాల స్థలంలో పెట్రోలు బంకు, డ్రైవర్ల విశ్రాంతి గదులు, హోటళ్లు, పార్కింగ్ తదితర సౌకర్యాలు అన్ని ఒకే చోట కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమ్మరిటన్ అవార్డులు అందించాలని ఆగస్టు 15, జనవరి 26 వేడుకల్లో కూడా వారిని సత్కరించేలా ప్రతిపాదించాలని సూచించారు. ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా తొలగించిన స్పీడ్ బ్రేకర్లు మళ్లీ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులకు సూచించారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని సిటీ ప్లానర్‌కు సూచించారు. ఈ సమావేశంలో డిటిసి చందర్, ఆర్‌టివోలు శ్రీచందన, సుధాకర్ రెడ్డి, నాగలక్ష్మి, డిఎస్పి శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ అధికారులు విద్యా సాగర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## కావలి నూతన ఆర్‌డిఓ వంశీకృష్ణను కలసిన మాజీ ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డి



**కావలి,అక్టోబర్8,ప్రభాతవార్త:** కావలి నూతన ఆర్‌డిఓ వంశీకృష్ణను కావలి వైసిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగ కలిశారు.మంగళవారం రాత్రి వైసిపి నేతలతో ఆయన ఆర్‌డిఓ కార్యాలయానికి వెళ్ళారు.ఆర్‌డిఓ వంశీకృష్ణనుసత్కరించి అభినందించారు.ఆయనతో కొంతసేపు ముచ్చటించారు.మాజీ ఎంఎల్ఎ ప్రతాప్‌రెడ్డి వెంట మాజీ ఎఎమ్‌సి చైర్మన్ సన్నిబోయిన.ప్రసాద్,వైసిపి నేతలు చెన్ను ప్రసాద్‌రెడ్డి,కుందుర్తి శీనయ్య తదితరులు వున్నారు.

## ఐదేళ్లలో అవినీతితో అట్టుడికిన ఆంధ్ర : అవినీతికి రేరాఫ్ అడ్రస్ వైసీపీ



**నెల్లూరు అక్టోబర్ 8, ప్రభాతవార్త - వైద్యం** వైసీపీ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన ఐదేళ్లలో రాష్ట్రం అవినీతిలో అటు ఇటు పోయిందని, దాంతో ప్రజల అభ్యున్నతి ఆర్థికంగా దిగజారిపోయాయని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి దుయ్యబట్టారు. మంగళవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో భాను ప్రకాష్ రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల పనుల్లో జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా తయారైంది అన్నారు. నేడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి ప్రదేశ్‌గా మార్చాలని ఎన్డీఏ కూటమి పని చేస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మీ హయాంలో మీరు ఒక స్టిక్కర్ సీఎంగా ఇంటి గోడల మీద మాత్రమే మీరు మిగిలిపోయారని, ఆంధ్రప్రదేశ్ విసిరిన బంతికి వైసీపీ పార్టీ క్లీన్ బౌల్డ్ అయిందని, ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నావని ఏనాడైనా గాల్లో కాకుండా నేల మీద ఏన్నాడైనా తిరిగావా అని ఆయన ప్రశ్నించారు. నెయ్యిలో కల్తీ జరిగింది అని చెప్తే భగవంతునితో రాజకీయాలు చేస్తున్నారు అని చెప్తున్నారు. గతంలో సోషల్ మీడియాలో పోస్టు పెట్టినవెంటనే ఆరెస్టు చేసిన ప్రభుత్వం మీ ప్రభుత్వం కాదా అని, ప్రతిపక్ష హోదా ఇచ్చేది కోర్టు కాదని ప్రజలని ఆయన గుర్తు చేశారు. కేజీ నెయ్యి రూ.1000లు తక్కువ రాకుంఅ ఉంటే రూ.319 లకు కేజీ నెయ్యి ఎలా టెండర్ ఫిక్స్ చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా టీటీడీకి రాదని, ఇంకా టీటీడీ నుంచే కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధికి వెళ్తాయని ఆయన గుర్తు చేశారు. ఏ విధంగా రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టారో, రాష్ట్రాన్ని అన్యాయం చేశారో రాంగోపాల్ వర్మ జగన్‌మోహన్‌రెడ్డి మీద ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో దువ్వాడ శ్రీనివాస్ మాధురి తిరుమల మాడవీధుల్లో ఫోటో షూట్‌పై ఆయన మండిపడ్డారు. వెంటనే వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మక్కాకి వెళ్లి, లేదా వాటికన్ వెళ్లి మీరు ఇటువంటి చేష్టాలు చేస్తే మక్కీలు విరగగొడతారని వారిని ఉద్దేశించి అన్నారు. మా దేవాలయాల అన్న, మా హిందూ సాంప్రదాయాలన్నా అంత అవహేళన మీకు అని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో ఎవరైనా మా సాంప్రదాయాలను గాని, అవహేళన చేస్తే అలిపిరి దాటిన తర్వాత మా దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం అన్నారు. ఎందుకంటే అలిపిరి వరకు ఆ ఏడుకొండల స్వామి వారి పరిధిలో ఉంటుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన అన్నారు. ఏనాడైనా నువ్వు ఐదు సంవత్సరాలలో దంపతులతో వచ్చి ఆ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించావా అని అడిగారు. నీ హయాంలో ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చారని, మీరు ప్రవేశపెట్టిన లిక్కర్ పాలసీలో కేవలం రూ.600 కోట్లు మాత్రమే డిజిటల్ ట్రాన్స్‌క్షన్ జరిగిందని లక్ష కోట్లు క్యాష్ ట్రాన్సాక్షన్స్ చేశారని, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా విచారణ చేపిస్తామని ప్రజల ధనాన్ని వృధా చేసిన వాళ్ళు ఎవరిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ని అన్ని విధాలుగా ఆదుకోవాలని, మోడీ సహాయం చేస్తున్నారని, జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు అని చెప్పి ప్రజలకు నకిలీ రత్నాలు ఇచ్చారని అన్నారు. మా ఎన్డీఏ కూటమిలో బూతులు మంత్రులు లేరని, రాబోయే ఐదు సంవత్సరాల్లో మేము చేసే అభివృద్ధిని మౌనంగా చూడండని, మంత్రులకు కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వలేని ముఖ్యమంత్రివి నువ్వు అని మా పాలన గురించి నువ్వా మాట్లాడేది అని అన్నారు. మా అభివృద్ధిని చూసి మీకు బాధ వేస్తే జలాసిల్ త్రాగండి అని సలహా ఇచ్చారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని ఈ సారి మీరు ప్రజల్లోకి వస్తే తరుముకునే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్‌కుమార్, ఓబీసీ జోనల్ ఇన్‌ఛార్జ్ ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, స్టేట్ లీగల్ సెల్ నెంబరు దాసరి రాజేంద్రప్రసాద్, స్టోన్హౌస్పేట మండల అధ్యక్షుడు నారాయణ, బీజేపీ నాయకులు రత్నం నాయుడు, గాదంశెట్టి సురేష్‌బాబు, తిరువీధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మీ అలంకారలో కన్యకాపరమేశ్వరి



**నెల్లూరు,అకో ్టబరు8 ప్రభాతవార్త-విద్య** దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నగరంలోని స్దానిక స్టోన్‌హౌస్‌పేటలో వెలసియున్న శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ ్మవారికి మంగళవారం శ్రీ ధనలక్ష్మి అలంకారాన్ని పువ్వులతో గావించారు. అలాగే మూలవర్లకు నాణేములతో సేవలను చేపట్టారు. ఉభయకర్తలుగా అనుమాలశెట్టి హరగోపాల్,శైలజకుమారి దంపతులు, పెసల నాగేశ్వరరావు సుభాషిని దంపతులు వ్యవహరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. సాయంత్రం పూజలు నిర్వహించి భక్తులకు తీర్ద ప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం శ్రీ లక్ష్మిశ్రీనివాస కోలాట మండలి ఆధ్వర్యంలో కోలాటాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి చైర్మన్ కోట గురుబ్రహ ్మం, గౌరవా ధ్యక్షులు కొండా ప్రవీన్ శంకర్, ఆర్యవైశ్యమహాసభ రాష్ట్ర నాయకులు శేగు షణ్ముకరావులు మాట్లాడుతు భక్తులకు ఎటువంటి అసౌకార్యలు జరుగకుండా అన్నీ ఏర్పాట్లుచేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారికి గాయత్రీ అలంకారం చేయటం జరుగుతుందని భక్తులు అందరూ పాల్గొని అమ్మవారిని దర్శించి తరించాలని కోరారు. అమ్మవారికి నేడు ప్రత్యేకంగా పువ్వులతో ఏర్పాటుచేసిన ధనలక్ష్మీ అలంకారంని భక్తులు మెచ్చుకుని సెల్ఫీలు దిగటం సంతోషంగా ఉందన్నారు. నవరాత్రులు అన్నీ ప్రతీరోజు ఓ నూతన ప్రత్యేక ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి నిచ్చెనమెట్ల చిరంజీవి, కోశాదికారి జనార్ధన్‌రావు, ఉపాధ్యక్షులు వేముల ప్రసాద్, సహాయకార్యదర్శి మునగా వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులు ఎంపి ఆంజనేయులు, ఉత్సవ కమిటీ సభ్యులు,నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన



**చేజర్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త** రైతులు ఆధునిక సాంకేతిక పద్దతిలో వ్యవసాయం సాగు చేసుకుంటే మంచి దిగుబడులు సాధించి అధిక దిగుబడులు వచ్చి అధిక లాభాలు ఆర్జించ వచ్చునని మండల వ్యవసాయాధికారి శశిధర్ పేర్కున్నారు. మంగళవారం చిత్తలూరు, నాగుల వెల్లటూరు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంపై రైతులకు సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో శశిధర్ మాట్లాడుతు వ్యవసాయశాఖ ఉద్యానశాఖ, పశుసం వర్ధకశాఖపై అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని తెలిపారు. ప్రతి మంగళవారం ,బుధవారం పంటలను వ్యవసా య అధికారులు పరిశీలించి సూచనలు సలహాలు అందిస్తారని తెలియజేశారు. అలాగే చిత్తలూరు గ్రామంలో మెట్ట పంటలు సాగు చేసే రైతులకు విత్తన శుద్ధి పై అధికారులు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో నెలవెల్లటూరు తెలుగు దేశం పార్టీ సీనియర్నాయకుడు వేలూరు కేశవచౌదరి, ఆత్మపిడి శివనారాయణ, పొదలకూరు ఏడిఏ శివనాయక్, వెటర్నరీ డాక్టర్ రాజేష్, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

## 2 కోట్ల 37 లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు



**సీతారామపురం అక్టోబర్ 8 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని 14 పంచాయి తీలలో సుమారు 2 కోట్ల 37 లక్షల నిధులతో సిసిరోడ్లు మంజూరు అయ్యాయని డిఇ మణికుమార్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతు సీతారామపురం మండలంలో మట్టిరోడ్లు లేకుండా అన్ని సిమెంట్రోడ్లు ఉండే విధంగా ప్రణాళిక సిద్దం చేస్తున్నామని తెలిపారు.ఈ మంజూరైన పనులన్ని తర్వలో శాసనసభ్యుల ద్వారా శంకుస్దాపనచేయించి పనులను ప్రారంభిస్తామని తెలియజేశారు.మంజూరు అయిన పని ప్రదేశాలను పరిశీలించడం జరిగింది. ఏఇ తిరుమలయ్య, బాలినేని ప్రవీణ్కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



**ఇందుకూరుపేట, అక్టోబర్ 8, ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని కొమరిక, రాపూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ వారి నేతృత్వంలో మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడీఏ ఏ.రాజ్ కుమార్ మాట్లాడుతూ రాబోవు రబీ సీజన్కు అనుకూలమైనటువంటి వరి రకాల బీపీటీ- 5204, ఆర్ఎన్ఆర్-15048, కేఎన్ఎం-1638, ఎన్ఎల్ఆర్-34449 రైతులకు అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. బీపీటీ 5204 మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లోకి వచ్చిందని, 25 కేజీల బస్తా పూర్తి ఖరీదు రూ.1045 లు కాగా మనం ఇచ్చే ధర రూ.920 లు అని తెలియజేశారు. ఎన్ఎల్ఆర్ 34449, ఆర్ఎన్ఆర్ 1638 పూర్తి బస్తా ఖరీదు రూ.1215లు మనం ఇచ్చే ధర రూ.1065లు ఉంటుందని రైతులకు తెలియజేశారు. వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఎంఏఓడీ రఘునాథరెడ్డి మాట్లాడుతూ జీలగ, జనుము, పిల్లి పెసర వంటి పచ్చి రొట్టె వాడటం వల్ల నేలలో నత్రజని శాతం పెరిగి యూరియా ఖర్చు తగ్గుతుందని రైతులకు తెలియజేశారు. భూ సార పరీక్షల నివేదికల ఆరంభం ఆధారంగానే ఎరువులను వినియోగించుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో వీఏఏ శ్రీకాంత్, గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## ప్రీ - రిపబ్లిక్ పరేడ్ క్యాంపకు ఎంపికైన టీఆర్ఆర్ కళాశాల విద్యార్ధి



**కందుకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం మూడో సంవత్సరం చదువుతున్న ఏ.గణేష్ అనే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ప్రీ - రపబ్లిక్ డే పరేడ్ క్యాంపుకు ఎంపికయ్యారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలోన చురుగ్గా పాల్గొనే గణేష్ గత నెల ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన వెస్ట్ జోన్ సెలక్షన్స్లో ప్రతిభ కనపరిచిన ఈ క్యాంపుకు ఎంపిక కావడం జరిగింది. క్యాంపుకు ఎంపికైన గణేష్ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్, ఎన్ఎస్ఎస్కోఆర్డినేటర్లు కోటపాటి నరేష్ రాజా, షేక్ శనాజ్ బేగంలు అభినందించారు. తదుపరి కూడా ప్రతిభ కనపరిచిన ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు కూడా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. వెస్ట్ జోన్ తరపున ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు ఎంపిక కాగా వారిలో ఒకరు గణేష్ కావడం గమనార్హం. వీరు నవంబర్ 12 నుంచి 21 వరకు మహారాష్ట్రలోని జలగావ్లో ఉన్న నార్త్ మహారాష్ట్ర విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందనున్నారు. శిక్షణ అనంతరం ఎంపికైతే 2025 జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏడుకొండలు, నరేంద్ర, ఐక్యు ఏసీ కోఆర్డినేటర్ పి.రాజగోపాల్బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ శ్రీహరి, గణిత శాస్త్ర అధ్యాపకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ వార్డు నెంబర్లకు శిక్షణ



**విడవలూరు,అక్టోబర్ 8, ప్రభాతవార్త** స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఉప సర్పంచులకు, వార్డు నెంబర్లకు శిక్షణ కార్యక్రమం జరుగనున్నట్లు ఎంపిడివో నగేష్ కుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణలో పంచాయితీ పరిపాలన, పంచాయితీ ఆస్తులు, పారిశుద్ద్యం, ఘన వ్యర్థాలు, ఆర్ధిక నిర్వహణపై ఈ కార్యక్రమం జరుగుతుంది. శిక్షణకు హాజరయ్యేవారు ఆధార్కు లింక్ అయినా మొబైల్, ఆధార్ జిరాక్స్ వెంట తీసుకురావాలి ఇద్దరు వార్డు నెంబర్లో ఒక మహిళ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు.

## ఈ నెల 14 నుంచి పల్లె పండుగ వారోత్సవాలు



**కోవూరు, అక్టోబర్8 ప్రభాత వార్త :** కోవూరు మండలం లోని అన్ని గ్రామాల్లో ఈ నెల 14 నుంచి 20 వరకు పల్లె పండుగ పంచాయతీ వారో త్సవాలను పారదర్శక ంగా నిర్వహించేలా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్లో సూచించారు. మంగళవారం కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో తహసీల్దార్, ఎంపీడీవోతో పాటు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించిన ఏపీవో, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరయ్యారు. కోవూరు మండలానికి సంబంధించి ఈ పథకం కింద 82 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రైన్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఈ వారం రోజుల పాటు చేపట్టే ఈ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో ఈ కార్యక్రమాలను ఒక పండుగ వాతావరణంలో స్థానిక ఎమ్మెల్యే , స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు హాజరయ్యి శంకుస్థాపన చేపట్టి ఈ వారం రోజుల పాటు ఈ పనులు చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల స్థాయిలో ఇటీవల మంజూరైన పనులకు సంబంధించి ఆ వివరాలను శాశ్వత ప్రాతిపదికన పంచాయతీ కార్యాలయ ప్రహరీ గోడలపై ఏర్పాటు చేసేల చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తమ గ్రామంలో ఏయే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో సులువుగా తెలిసేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్



**విడవలూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ వీడియో కాన్ఫిరెన్స్లో మండలాల సమస్యలపై సం బంధిత అధికారులను సమస్య పట్ల అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎంపిడిఓ, తహశీల్దార్ కార్యాలయాల్లో వీడియో కాన్ఫరెన్స్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో అధికారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో నగేష్ కుమారి, పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎంపిడిఓగా సుబ్బారావు



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 8, ప్రభాతవార్త** నూతన ఎంపిడివోగా బాధ్యత లు స్వీకరించిన సుబ్బారావుకు టిడిపి నాయకులు తువ్వార ప్రవీణ్ కుమార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘన సన్మానం చేశారు. ప్రజల పట్ల పనిచేసే అధికారి రావడంతో సంతోషకరంగా ఉందని ఎంపిడివోను అభినందించారు. ఆయనతో పాటు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 9 వరకు దరఖాస్తుల స్వీకరణ



**కోవూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** కోవూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి ఈనెల 9వ తేది వరకు మద్యం షాపుల కోసం దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ కిషోర్ తెలిపారు. ఈ మేరకు సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలానికి సంబంధించి 6 మద్యం షాపులను ప్రభుత్వం గుర్తించడం జరిగిందని, ఒక్కొక్క షాపుకు సంబంధించి సంవత్సరానికి 85 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా కొడవలూరు మండలానికి సంబంధించి 5 మద్యం షాపులు, విడవలూరు మండలానికి సంబంధించి 4 మద్యం షాపులు, అల్లూరు మండలం 6 షాపులు.. ఒక్కొక్క షాపుకు 55 లక్షలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. గతంలో సంవత్సరానికి చెల్లించాల్సిన మొత్తాన్ని 3 దఫాలుగా చెల్లించే పరిస్థితి ఉండేదని, ప్రభుత్వ దీనిని 6 దఫాలుగా చెల్లించేలా లీజు దారులకు అవకాశం కల్పించిందన్నారు. గతంలో ఒక్క షాపుకు దరఖాస్తు వేసిన వారు ఒక్క పేరు మీదే ఒక్క దరఖాస్తు ఉండేదని, ప్రస్తుతం ఎన్ని దరఖాస్తులైన వేసుకోవచ్చన్నారు. ఈ దరఖాస్తులను ఈ నెల 9వ తేది సాయంత్రం 5 గంటలలోపు మాత్రమే ఆన్లైన్లో గానీ, ఆఫ్లైన్లో గానీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. దీనికి సంబంధించి కోవూరు ఎక్సైజ్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోవూరులోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి 21 మద్యం షాపులకు గానూ 75 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ నెల 9వ తేది సాయంత్రం 5 గంటలలోగా దరఖాస్తులు చేసుకోవాలని దీనిని ఆన్లైన్ ద్వారా గానీ, ఆఫ్లైన్ ద్వారాగానీ చేసుకునే అవకాశం ప్రస్తుతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

## కోడిపందాల స్థావరాలపై పోలీసులు దాడులు



**పొదలకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** పొదలకూరు మండలం అమ్మవారిపాలెం గ్రామ అటవీ ప్రాంతంలో కోడిపందాల స్థావరాలపై మంగళవారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఏడు వేల నగదు, తొమ్మిది సెల్ ఫోన్లు, నాలుగు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనీఫ్ మాట్లాడుతూ దసరా పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో జరుగుతున్న కోడి పందాలు, పేకాటలపై గట్టి నిఘా వుంచామని అసాంఘిక కార్యక్రమాలు ఏదైనా జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ దాడుల్లో సిబ్బంది షరీఫ్, సురేష్, రాజారెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యానవన పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాటూరు( కోవూరు),అక్టోబర్8 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామా ల్లో ఉద్యానవన శాఖ ద్వారా సంబంధిత రైతులకు అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, వీటిని ఆయా గ్రామాల రైతులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో మంగళవారం పూలతోట సాగు రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూలతోటలతో పాటు పండ్ల పెంపకం కూడా చేసేందుకు రైతులు ముందుకు వస్తే దీనికి సంబంధించి ఉద్యానవన శాఖలో అనేక సబ్సిడీ పథకాలు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారంలో రాపూరమ్మ తల్లి



**రాపూరు, అక్టోబరు8, ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ తల్లికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా అమ్మవారికి ఆరవ రోజైన మంగళవారం శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పలు రకాలైన పుష్పాలతో శోబాయమానంగా అలంకారం నిర్వహించి శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ మహా లక్ష్మీ దేవి అలంకారంలో వున్న రాపూరమ్మ తల్లిని దర్శించుకోని పూజలు నిర్వహించారు.రాత్రి 9 గంటలకు అమ్మవారికి పల్లకీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయ కర్తలుగా రాపూరు పడమర వీధికి చెందిన పిట్టబోయిన కృష్ణా యాదవ్ వ్యవహరించారు.

## అన్నపూర్ణాదేవిగా కామాక్షితాయి అమ్మవారు



**సంగం అక్టోబర్ 8 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీసం గమేశ్వరస్వామి, కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో జరుగుతున్నశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు అన్న పూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు

## శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో అంకాళ పరమేశ్వరీ



**వేపినాపి (రాపూరు), అక్టో బరు 8 ప్రభాతవార్త** భక్తుల కొంగు బంగారంగా వీరాజిల్లుతున్న వేపినాపి గ్రామ దేవత శ్రీ పోతుకొండ అంకాళమ్మ తల్లికి నిర్వహిస్తున్న 14 వ శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా మంగళ వారం అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి అలంకారంనిర్వహించారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద అమ్మ వారికి ప్రత్యేక పూజలు,పూలాంగి సేవ నిర్వహించారు. పలు రకాలైన పుష్పాలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి అమ్మవారికి శ్రీ సరస్వతీ దేవి అలంకారం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని సరస్వతీ దేవి గా వున్న అమ్మవారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి,పర్యవేక్షకులు వరదబండి వెంకట సుబ్బారెడ్డి, రావు శ్రీనివాసరావు, ఆలయ అర్చక స్వామి బి.రాజమోహన్ స్వామి,పెద్ద ఎత్తున భక్తులు తదితరులున్నారు.

## ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**వేపినాపి (రాపూరు), అక్టోబ రు8 ప్రభాతవార్త** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న వైద్య సేవలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్యధర్మేంద్ర ఆశా కార్యకర్తలను కోరారు. మంగళవారంవేపినాపి పి.హెచ్.సిలో అశా దే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపైతీసుకోవల్సిన చర్యలు వివరించారు. నేషనల్ ప్రోగ్రామ్స్ అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,టీబీ స్ర్కీనింగ్ అండ్ట్రీట్మెంట్ గూర్చి,సికిల్ సెల్ అనీమియా టెస్టింగ్,హైరిస్క్ ఏఎంసీ గురించి వివరించారు. మలేరియా ప్రభలకుండాతీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీనియర్ సిటిజన్ ఆరోగ్య చికిత్సలు, గర్భవతులకు సంబందించి తీసుకోవాల్సిన జాగ్రత్తలువివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆరోగ్య సిబ్బంది,అశాలు పాల్గొన్నారు.

## పాలూరు ఆనందపురం గ్రామాల్లో పిలం పిలుస్తోంది కార్యక్రమం



**కందుకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** మండలంలోని పాలూరు, ఆనందపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి వి.రాము ఆద్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. వ్యవసాయాధికారి వి.రాము మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలన్నింటికి ఒకే చోటికి తీసుకువచ్చి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం అని తెలియజేశారు. పలుకూరు, మహాదేవపురం , మోపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా గ్రామాల్లో ఎరువులను జిల్లా మార్క్ ఫెడ్ వారికి సంబందిత సెక్రటరీ ఏఏ ఎరువుల ఎంత పరిమాణంలో కావాలో ఇండెంట్ పెట్టుకొని తద్వారా ఎరువుల తెప్పించుకోవాలన్నారు. వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. పంటలను పరిశీలించి పంటల్లో వచ్చే తెగుళ్ళ గురించి తెలియజేశారు. వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఉద్యానవన అధికారి పి.బ్రహ్మ సాయి ఆశాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. పశువైద్యాధికారి చెన్నకేశవులు ఆ శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు బ్రహ్మయ్య, రైతులు పాల్గొన్నారు.

## రూ.20,40,000 కరెన్సీ నోట్లతో దర్శనమిచ్చిన దుర్గామాత

**కందుకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త** కందుకూరు పట్టణం కోవూరు రోడ్డులోని శ్రీ దుర్గా భవాని దేవసాథన నందు దేవీ నవరాత్రుల్లో బాగంగా మంగలవారం ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. రూ.20, 40,000 ల కొత్త నోట్లతో అమ్మవారి అలంకరణ వైభవంగా చేశారు. కరెన్సీ నోట్లతో అమ్మవారి అలంకరణ వైభవంగా చేశారు. కరెన్సీ నోట్లతో శ్రీ దుర్గామాత దర్శనం ఇవ్వడంతో భక్తులు భక్తితో పరవశించిపోయారు. ఆలయ అర్చకులు కోవూరు మాధవరావు, స్వామివారి అమ్మవారికి అష్టోత్తరం, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వామి మాట్లాడుతూ ఆరో రోజు లక్ష్మీదేవి రూపంలో భక్తులకు అమ్మవారి దర్శనం ఇచ్చారని, అమ్మవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి కందుకూరు ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఉండా లని ఆయన ఆకాంక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





**పార్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీవాసవి మాతః** కందుకూరు పెద్ద బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆరో రోజు భక్తులకు పార్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు బాలయ్య స్వామి, రాజా స్వామి అమ్మవారిని పార్వతిదేవి రూపంలో కన్నుల పండుగ అలంకరించారు. అమ్మవారికి ఉదయం అభిషేకం, అష్టోత్తరం, అమ్మవారి మూలమంత్ర హోమం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లలితా సహస్రనామ పారాయణం పఠించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం, ప్రధాన కార్యదర్శి ఇన్నమూరి నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వలేటివారిపాలెం విచ్చేసిన బ్రహ్మచారి

**వలేటివారిపాలెం అక్టోబరు 8, ప్రభాతవార్త** :మద్యప్రదేశ్లోని నర్మదానది జలకుటి గ్రామవద్దగల శ్రీరేవా పంచవటి సేవాన్యాస్ ఆశ్రమానికి చెందిన శ్రీ నర్మదనంద బ్రహ్మచారి స్వామీజీ 75ఏళ్ల వయస్సులో కాలినడకన బారతదేశాన్ని చుట్టివస్తున్నారు. ఇందులో బాగంగా ఆయన మంగళవారం వలేటివారిపాలెం చేరారు.సర్వేజనా..సుఖినోభవ అంటూ భారతదేశంలోని పీఠాలును ఆయన దర్శిస్తున్నారు.రోజుకు 14కి.మీ ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటికే 15పీఠాలును సందర్శించి ఆయన దేశప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ తన మనోగతాన్ని వెలిబుచ్చారు.వలేటివారిపాలెంలోని పలువురు ఆధ్యాత్మికవాదులు ఆయనకు మంగళవారం ఆశ్రయం కల్పించారు.స్వామీజీ పాదయాత్ర ఉద్దేశ్యాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప్పుటూరి కొండపనాయడు,బాపతు మాలకొండారెడ్డి,ప్రజాపద్ గోపాల్, బంగారుబాబు, పోట్లేళ్ల క్రిష్ణయ్య ,కట్టాహనుమంతరావు తదితరులు ఉన్నారు,

## తడను గ్రీన్టౌన్ గా మార్చేందుకు కృషి

**నెల్లూరు,అక్టోబరు8 ప్రభాతవార్త-విద్య** తమ సంస్థ సీఎన్జి మౌలిక సదుపాయాలను శ్రీసిటీకి మార్చటం ద్వారా తడను గ్రీన్టౌన్గా మార్చేందుకు కృషిచేస్తున్నామని ఏజి అండ్ పి ప్రథమ్ సంస్థ నెల్లూరు,చిత్తూర్, తిరుపతి జిఏ,రీజనల్ హెడ్ గౌతమ్ ఆనంద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశం యొక్క కీలకమైన గ్రీన్ ఎనర్జీని వినియోగించుకునే ఆంధ్ర అంటతా మా సహయవాయువు పంపిణీ నెట్వర్క్ను విస్తరింపచేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని తడలో నూతనంగా ఏర్పాటుచేసిన సిఎన్జి స్టేషన్ ప్రయివేట్, ప్రజా రవాణా రెండిటగిని అనుకూలమైన ఇంధనాన్ని సరఫరా చేస్తుందన్నారు. ఇది పరా ్యవరణ పరిరక్షణకి తోడ్పాటు అందించటంతోపాటూ పరిశుబ్రమైన,భవిష్యత్ అవసరాలు పెంపొందిచేందుక తమ సంస్థ కట్టు బడి ఉందన్నారు. పర్యావరణ బాధ్యత, క్లీనర ఎనర్జీ సొల్యూషన్ల ప్రచారంపై దృష్టి సారించి తమ సంస్థ సిజిడి పరిశ్రమలో ఆవిష్కరణలను కొనసాగిస్తుందన్నారు. భారత్ పెట్రోలిచం కార్పొరేషన్ లిమిటెడ్తఓ భాగస్వామ్యం సీఎన్జీని మరింత అందుబాటులోకి తీసుకువస్తుందన్నారు. నూతనంగా ప్రారంభించబడిన కేంద్రాలకు అదనంగా తమ సంస్థ మరో 7 స్టేసన్స్ను జిల్లాలో 2025 నాటికి ప్రారంబించనుందన్నారు. తమ సీఎన్జి స్టేషన్ త్రీ వీలర్,ప్యాసింజర్ వాహనాలు, లైట్ కమర్షియల్ వాహనాలు, శ్రీణి బస్సులకు తమ సేవలను అందిస్తుందని అందరూ తమను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మడపల్లి పోస్టు ఆపీస్లో ఆదార్సేవలు

**చేజర్ల అక్టోబర్ 8 ప్రభాతవార్త** చేజర్ల మండలం మడపల్లి గ్రామ పోస్టు ఆఫీస్లో ఈనెల 10 వతేది గురువారం ఉదయం ఆధార్ సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చేజర్ల సబ్ పోస్టు మాష్టర్ పెంచలయ్య మంగళవారం కోరారు. ఈ సందర్బంగా పొదలకూరు సబ్డివిజన్ ఇన్స్పెక్టర్ ఎన్ నరసింహప్రసాద్ ఆదేశాల మేరకు మడపల్లి పోస్టు ఆఫీసులో ఆధార్ సేవలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఉదయం నుండి సాయింత్రం వరకు అధికారులు అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు.ఆదార్ కార్డులు నూతనంగా నమోదు చేస్తారని,ఆధార్ కార్డులోపేరు తప్పుగా ఉన్న సరిచేయబడుతుందని,ఫోన్ నెంబర్ను ఆధార్ కార్డుతో లింక్ చేస్తారని చెప్పారు. చిన్నపిల్లలకు ఆధార్ కార్డు నమోదు చేస్తామన్నారు. అన్ని రకాల ఆధార్సేవలు అందుబాటు ఉంటాయని,మడపల్లి గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సింగిల్ నెంబర్ లాటరీ నిర్వాహకుల అరెస్టు

**నెల్లూరు క్రైం, అక్టోబర్ 8, ప్రభాతవార్త** స్థానిక ముత్తుకూరు గేటు సమీపంలో సింగిల్ నెంబర్ లాటరీ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను బాలాజీ నగర్ సాంబశివరావు ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. అమాయకులైన వారికి లాటరీ ద్వారా అత్యధిక మొత్తంలో నగదు వస్తుందని ఆశ చూపుతూ సింగిల్ నెంబర్ లాటరీ పేరుతో జోధా నిర్వహిస్తున్న చీకోలు సందీప్, కల్లూరు చిరంజీవి, కల్లూరు తేజ, కాకు వెంకటేష్ అనే వ్యక్తులను బాలాజీ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి లాటరీ స్లిప్పులు రూ. 3500 నగదు స్వాగతం చేసుకున్నారు. ఇటువంటి సింగిల్ నెంబర్ లాటరీ మోజులో పడి రోజువారి కూలీలు యువకులు, విద్యార్థులు నష్టపోతున్నారని, జాగ్రత్తగా ఉండాలని సిఐ సూచించారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాల పట్ల తమకు సమాచారం అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## జ్వరాల సమాచారం అందించాలి



**గుడ్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** గుడ్లూరు పీహెచ్సీ నందు ఆశా కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ పి.మారుతీరావు మండలంలో అమలు జరుగుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమీక్షించడం జరిగింది. సురక్షితమైన తాగునీరు, శానిటేషన్ గురించి చర్యలు పంచాయతీ వారితో కలిసి తీసుకోవాలని, గ్రామాల్లో ఎక్కడా జ్వరాలు ఉన్ననూ వైద్యాధికారికి తెలియజేయాలని, అందువలన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి వీలు ఉంటుందని, గ్రామాల్లోని ప్రతి గృహం సందర్శించి వారి ఆరోగ్య సమస్యలు గురించి నిత్యం తెలుసుకుని ప్రజలకు అందుబాటులో ఉండాలని, అన్ని ఆరోగ్య విషయాలు గురించి అవగాహన కల్పించాలని మారుతీరావు కోరారు. ప్రజలు తాగునీరు, కాచి చల్లార్చి తాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కరరావు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## చిమిడితిపాడు, పొట్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**గుడ్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండలంలోని చిమిడితిపాడు, పొట్లూరు రైతు సేవా కేంద్రాల పరిధిలో మండల వ్యవసా యాదికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ ఏవో రవికుమార్ వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాల గురించి వివరించారు. పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఉద్యానవన రైతులకు సూక్ష్మబిందు, తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏపీఎంఐపీ ద్వారా 50 శాతం రాయితీతో స్ప్రింక్లర్ల సెట్, 5 ఎకరాల లోపు పొలం ఉన్న రైతులకు 90శాతం రాయితీపై, 5 నుంచి 10 ఎకరాల వరకు పొలం ఉన్న రైతులకు 75 శాతం రాయితీపై మరియు 10 ఎకరాలు పై పొలం ఉన్న రైతులకు 50 శాతం రాయితీపై డ్రిప్ సరఫరా చేయబడునని తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తదుపరి మామిడి తోటను సందర్శించి ప్రత్యక్షంగా బిందు, తుపంర సేద్యం గురించిన ప్రాముఖ్యతను రైతులకు వివరించి పాడి పంటలు మంత్లీ మాగజైన్స్ రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు స్వర్ణ, వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## కోనలో సంతాన లక్ష్మీ దేవి గా సంతానలక్ష్మీ దేవి



**పెంచలకోన(రాపూరు),అక్టోబరు 8 ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి పట్టమహిషి శ్రీ ఆదిలక్ష్మీఅమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆరవ రోజైన మంగళవారం ఆదిలక్ష్మీ అమ్మవారికిసంతాన లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి వస్త్రసమర్పణ,పుష్పాలంకరణ నిర్వహించారు.ఉదయం 10 గంటలకు అమ్మవారికి పాలు, పెరుగు, తేనే.నెయ్యి,పంచదాలతో పాటు,పలు రకాలైన పండ్ల రసాలు,సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం),నిర్వహించారు. తదుపరి అమ్మవారికి సంతాన లక్ష్మీ దేవి అలంకారం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవనిర్వహించారు. సాయంత్రం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అమ్మవారికిప్రాకారోత్సవం నిర్వహించారు. ఆలయ ఉప కమీషనర్ పొరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పర్యవేక్షణలో,ఆలయ ప్రధానార్చకులుగుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వాముల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని సంతాన లక్ష్మీ అలంకారం లోనిఆధిలక్ష్మీ అమ్మవారిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీనియర్ సహాయకుడుపాలవల్లి లక్ష్మీ నారాయణ, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి,వర్ధన్ స్వామి, నాగరాజుస్వామి,ఆలయ వేదపండితులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా వండ్లూరుకు చెందిన జువ్వలగుంటపెంచలనరసింహులు,వెంకటసుబ్బమ్మ, రాపూరుకు చెందిన పాలవల్లి హరనాథ్,రాపూరులోని మద్దెలమడుగు సెంటర్కు చెందిన పిట్టబోయిన చిరంజీవి,స్వరూపాలు వ్యవహరించారు.

## ఉమామహేశ్వరపురంలో పొలం పిలుస్తోంది



**బిట్రగుంట, అక్టోబరు 8 ప్రభాతవార్త :** బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి వ్యవసాయ శాఖ సహాయ సంచాకులు సి. హెచ్. నాగరాజు హాజరై మట్టి పరీక్షలు, వాటి ఉపయోగాలు, పచ్చిరొట్ట విత్తనాలపై అవగాహన కల్పించారు. సమతుల్య ఎరువులు, పురుగు మందుల వినియోగం గురించి వివరించారు. మండల వ్యవసాయ శాఖాధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ వరి విత్తనాలు అందుబాటులో వున్నాయని ఆయా గ్రామ రైతు సేవ కేంద్రం నందు గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులను సంప్రదించవచ్చునని తెలిపారు.

## బోగోలు-కొండబిట్రగుంట రోడ్డుకు ఇరువైపుల ముళ్లపొదలు తొలగింపు



**బిట్రగుంట, అక్టోబరు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన బోగోలులోని విశ్వ నాథరావుపేట పంచాయతీ కొత్తూ రు నుండి కొండబిట్రగుంట వరకు బిటి రోడ్డుకు ఇరువైపుల ముళ్లపొదలు తొలగించే కార్య క్రమాన్ని మంగళవారం చేపట్టా రు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు మండల మాజీ టిడిపి కన్వీనర్ పి. సుధాకర్‌యాదవ్ ఆధ్వర్యంలో జెసిబి ద్వారా వీటి తొలగింపుకు శ్రీకారం చుట్టారు. రానున్న వర్షాకాలంలో కొండబిట్రగుంట శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం కోసం వెళ్లే భక్తుల సౌకర్యార్థం వీటిని తొలగించి రోడ్డు మరమ్మతులకు గురైన చోట మరమ్మతులు చేయాలని ఆయన ఆదేశించడంతో ఈ పనులు ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరగడం వల్ల ప్రమాదాలు సంభవించడంతో పాటు విషక్రిముల బెడద కూడా తీవ్రంగా వుందని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకుపోవడంతో ఆయన స్పందించి తక్షణమే పనులు చేపట్టాలని ఆదేశించడంతో ఈ పనులు ప్రారంభమయ్యాయి.

## శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో భారీ అన్నదానం



**కావలి రూరల్, అక్టోబరు 8 ప్రభాతవార్త :** కావలి పట్టణం 32వ వార్డు భవానీపురంలోని రైల్వే స్టేషన్ దగ్గర వేంచేసి వున్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నందు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం భక్తులకు భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా దేవస్థాన కమిటీ బాధ్యులు పల్లపు మోహన్, కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పల్లపు మోహన్ మాట్లాడుతూ అమ్మలుగన్న అమ్మ శ్రీ కనకదుర్గమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి విశేష అలంకారాలు చేస్తున్నామని తెలిపారు. అమ్మవారు ప్రతి రోజు భక్తులకు, ప్రజలకు ఒక్కో అలంకారంతో దర్శనమిస్తున్నారని తెలిపారు. కావలి, పరిసర ప్రాంత ప్రజలు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ నెల 12వ తేది సాయంత్రం నెమలి ఆటలు, తప్పెట్లు, కోలాటం, మంగళవాయిద్యాలతో అమ్మవారికి గ్రామోత్సవం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపా కటాక్షాన్ని పొందగలరని కోరారు.

## సాదాసీదాగా మండల మీట్




**మనుబోలు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. ఎంపీపీ గుండాల వజ్రమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ జలజాక్షి సభను ప్రారంభించి అధికారులను, ప్రజా ప్రతినిధులను సభలో మాట్లాడేందుకు ఆహ్వానించారు. ముందుగా వ్యవసాయాధికారి జకీర్ వచ్చే రబీ వ్యవసాయం గురించి వివరించారు. అనంతరం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో రాజమ్మ మండలంలో ఉపాధి హామీ పనుల నిర్వహణ రాబోవు రోజుల్లో సోషల్ ఆడిట్ గురించి మాట్లాడారు. మండల సీహెచ్ఓ రాజయ్య మాట్లాడుతూ దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫ్రైడేను డ్రైడ్‌గా పాటించాలని సూచించారు. చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. ఏపీఎం వనజాక్షి మాట్లాడుతూ వెలుగు పథకం ద్వారా వచ్చే రుణాల గురించి తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ రీసర్వేలో భూముల జాబితాలో తప్పులపై త్వరలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కసనానాయక్ మాట్లాడుతూ మండలంలో రెండు వేసవి కాలాల్లో ఎక్కడా తాగునీటి ఇబ్బంది తలెత్తలేదని, రూ. 22కోట్లతో ఎస్‌పీడబ్ల్యూ స్కీమ్ ద్వారా మండలమంతా తాగునీరు ఇచ్చే పథకానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెపారు. ఈ పథకం పూర్తయితే ఎక్కడా నీటి ఎద్దడి ఉండదని తెలిపారు. వెంటనే మనుబోలు పంచాయతీ ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి కల్పించుకుని అత్యవసర సమయాల్లో నీటి ఎద్దడి నివారణకు చేతి బోర్ల అవసరాన్ని గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల భారీ వర్షాలకుకరెంటు అంతరాయం కలిగినప్పుడు నీటి ఎద్దడితో చేతి బోర్ల కొరకు జనాలు పరుగులు తీశారని గుర్తు చేశారు. అనంతరం హౌసింగ్ ఏఈ టి. భాస్కరరావు మాట్లాడుతూ మండలంలో జగనన్న లేఅవుట్లలో పురోగతి మొదలైందని చెప్పారు. ఇసుక కొరత వల్ల కొంత ఇబ్బంది పడ్డామని, ఇక శరవేగంగా ఇళ్ల పూర్తి చేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగి సమస్యల గురించి చెప్పమని కోరగానే మనుబోలు బైపాస్‌లో బస్సులు సక్రమంగా ఆగడం లేదని గోల చేశారు. సాదాసీదాగా జరిగిన ఈ మండల మీట్‌లో చివరిగా వైస్ ఎంపీపీ తిక్కవరపు వెంకటరమణారెడ్డి మాట్లాడారు. అనంతరం కొత్తగా వచ్చిన ఎంపీడీఓ జలజాక్షి మాట్లాడుతూ మండలంలోని ఉప సర్పంచ్‌లు, కొందరు వార్డుమెంబర్లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ పమావేశంలో పంచాయతీ కార్యదర్శులు గరుడయ్య, పవన్, మోహన్‌కిషోర్, సీనయ్య, నరేష్, చెంచు ప్రసాద్, అంకబాబు, దేవసీనమ్మ, హరిప్రసాద్, ఆదిశేషు, సర్పంచ్‌లు తిక్కవరకు వెంకురెడ్డి, కరియావుల సునీల్, తాటిపర్తి రాగయ్య, సర్పంచ్‌లు చెముడుగుంట ఏడుకొండలు, ఉగ్గుమూడి శశిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓను పరిచయం చేసుకున్న దేశం నాయకులు



**మనుబోలు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యా ల యంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గాలి రామ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ జలజాక్షిని తెలుగుదేశం పార్టీ నాయకులు పరిచయం చేసుకున్నారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీఓ గండవరపు వెంకటేశ్వర్లును బదిలీ చేసిన విషయం తెలిసింది. ఆయన స్థానంలో ప్రకాశం జిల్లా నుంచి జలజాక్షిని ఇక్కడ నియమించారు. ఈ సందర్భంగా గాలి రామకృష్ణారెడ్డి పార్టీ నాయకులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మన్నెమాల భాస్కర్‌రెడ్డి, ఏలూరు కోదండరామిరెడ్డి, మన్నెమాల శ్రీనివాసులురెడ్డి, దనేకుల రఘురామనాయుడు, వి. మహేంద్ర(చిన్న), ఎస్‌కే అమీర్ భాషా, గుండాల రమేష్, ఓజిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు కల్పించడం లో అలసత్వం తగదు



**వరికుంటపాడు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** ఉపాధి హామి పనులు కల్పించ డంలో సిబ్బంది అలస త్వం ప్రదర్శించవద్దని టిడిపి మండల కన్వీనర్ చంద్రా మధుసూ ధన్‌రావు, జెడ్పిటిసి సభ్యులు రావెళ్ల నాగేంద్రలు అన్నారు. మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవణంలో ఉపాధి హామి పథకం పై టిఎ లు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో ఎపిఓ ఆజంఖాన్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ చంద్రా మధుసూధన్‌రావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పకుండా వంద రోజులు పని కల్పించాలన్నారు. విధుల్లో ఎవరైన అలసత్వం వహిస్తేచర్యలు తప్పవన్నారు. ప్రభుత్వానికి, ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్‌కు మంచి పేరు తీసుకువచ్చేలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమములో వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, టిడిపి నేతలు పోకా మహేష్, పేరం సుధాకర్‌రరెడ్డి, గుర్రం గోపి, బ్రహ్మయ్య, టిఎ లు హజరత్, మూర్తి, హరి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లకు శిక్షణ

**వరికుంటపాడు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పంచాయతీ చట్టాలపై అవగాహన కల్పించేందుకు బుధవారం, గురువారాల్లో ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మల్లికార్జున తెలిపారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందులో పంచాయతీ రాజ్ చట్టాలు, పారిశుద్ద కార్యక్రమాలు నిర్వహణ, ప్రజా సమస్యలు పరిష్కరణ వంటి అంశాల పై అవగాహన కల్పించడం జరుగుతుందని కాబట్టి మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు సంబందించిన ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పక పాల్గొనాలని ఎంపిడిఓ మల్లికార్జున కోరారు.

## వృద్దులను ఆదరించడం, సంరక్షించడం బాధ్యత



**నెల్లూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త-వైద్యం :** వృద్దులను ఆదరించడం భాం ంగా భావించరాదని, బాధ్య తగా చూడాలని హెల్పాజ్ ఇం డియా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇన ్ఛార్జీ లంకపల్లి మృనాల్ అన్నారు. మంగళవారం కమ్యూనిటీ పారా మెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు సంయక్త ఆధ్వర్యంలో కొత్తూరు, నెహ్రు భారతి వృద్దాశ్రమం మరియు ఆమంచర్ల, వాన ప్రస్థ వృద్దుల ఆశ్రమం నందు నిత్యవసరాల పంపిణీ కార్యక్రమం ఆయన ప్రారంబించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరు వెల్లడించడానికి ఇష్టపడని స్టాఫ్ట్ వేర్ ఉద్యోగిని తన మొదటి జీతంతో నాలుగు ఆశ్రమాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని, నేటి యువత సెల్‌ఫోన్‌కు, సినిమాలకు, ఆటలకు పరిమితం అవుతున్న తరుణంలో కొందరు యువతీ యువకులు వృద్దులకు సేవ చేయాలని, సహాయపడాలని ముందుకు రావడం అభినందనీయమన్నారు. సమాజంలో చైతన్యం కలిగించేది, చరిత్రను తిప్పేది దేశానికి దశ దిశ నిర్వహించేది యువతే అని, వారు ఈ సాంఘిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఏఎస్పి మహబూబ్ భాషా, రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్, జిల్లా పీహెచ్‌పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, ఏ. బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రిహానా, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు



**ఉలవపాడు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉలవపాడు అలగాయపాలెం రోడ్డు వద్ద మంగళవారం వాకా గ్రామా నికి చెందిన పొడిమే కల సాంబశివరావు మద్యం బాటిల్ అమ్ముటకు ప్రయ త్నిస్తుండగా ఆ వ్యక్తిని ఎస్సై అదుపులోకి తీసుకొని అతని దగ్గర కర్రల సంచిలో ఉన్నటువంటి సుమారు 30 బాటిళ్ల మద్యంను స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకోవడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది. ఈ తనిఖీలో ఉలవపాడు ఎస్సై అంకమ్మతో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పచ్చిరొట్టె ఎరువుల ఆవశ్యకత పై రైతులకు అవగాహన




**పొదలకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలో కనుపర్తి, చెన్నరెడ్డి పల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఎం. సుబ్బారెడ్డి జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ సి. మారుతి దేవి, మండల వ్యవసాయ అధికారి ఎ. వాసు, ఉద్యాన అధికారి ఈ. ఆనంద్, డిఆర్‌సి ఏఓ మధురిమ, ఏఆర్‌సి సైంటిస్ట్ ఎస్‌కె హాసీనా భాను, పట్టు పరిశ్రమ టిఏ బి. మస్తానయ్య, విహెచ్ఎలు కె. రత్నమ్మ, ఎస్‌కె షఫి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి హౌస్‌ల యొక్క ఉపయోగం రాయితీ వివరాలు, ఫాం ఇంప్లిమెంట్స్, డ్రిప్, స్ప్రింక్లర్స్ తదితర ప్రస్తుతం రాయితీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వారు పచ్చిరొట్ట ఎవరువుల ఆవశ్యకత, ప్రస్తుత వాతావరణానికి అనువైన పంటల గురించి, రాయితీలో విచ్చే విత్తనాలు, విత్తనశుద్ధి గురించి తెలిపారు. ఎఆర్‌సి సైంటిస్ట్ వారు - వరి పంటలో, మినుము పెసర పంటలలో ఆశించు ముఖ్యమైన వ్యాధులు, తెగ్గుళ్ళు వాటి నివారణ చర్యలు పర్యావరణ సమతుల్యం కూడిన పురుగు మందులు వాడకం గురించి తెలియజేశారు. డిఆర్‌సి ఏడిఏ వారు వివిధ పంటలను ఆశించు చీడపీడల నిర్ధారణ ఎలా చేయాలి అనే అంశంపై రైతులకు అవగాహన కొరకు క్షేత్ర సందర్శన చేసి తెలిపారు. పట్టు పరిశ్రమ వారు మల్బరీ మొక్కల యొక్క పెంపకం ఆర్థిక బలోపేతం గురించి తెలిపారు. మండల వ్యవసాయ అధికారి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా వ్యవసాయం అనుసంధ రంగాల అధికారులు అందరూ తమ గ్రామాలకు వచ్చి అన్ని రకాల పథకాలను తెలియపరుస్తున్నందున రైతులందరు పథకాల ద్వారా లబ్ధిపొందాలని తెలియజేశారు.

## వ్యాధిగ్రస్తులకు జీవనోపాధికై ఆర్థిక సహాయం

**పొదలకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త :** డేమన్ పౌండేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పొదలకూరు మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన కుష్ఠి వ్యాధి గ్రస్తులకు పౌండేషన్ వారు చికిత్సను అందించారు. ప్రస్తుతం ఆయన జీవనోపాధి కొరకు వ్యాపారం చేసుకునేందుకు ఆర్థిక సహాయం అందించేందుకు పౌండేషన్ ముందుకువచ్చింది. పొదలకూరు గేట్ సెంటర్ నుండి మనుబోలు వెళ్ళే మార్గంలో స్టవ్ రిపేర్లు, తాళంచెవి రిపేరు వంటి వాటిని నిర్వహించుకునేందుకు ఒక షాపును అతనికి ఆర్థిక సహాయం చేసినట్లుగా చెప్పారు. ఈ నెల 8వ తేది బుధవారం షాపు ప్రారంభోత్సవానికి ఫౌండేషన్ వారితో పాటు జిల్లా వైద్య శాఖ అధికారుల సైతం హాజరుకానున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పర్యటన నేడే

**ఆత్మకూరు, అక్టోబర్8ప్రభాతవార్త:** ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి బుధవారం ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 10గంటలకు నెల్లూరులో మాజీ పార్లమెంట్ సభ్యులు మాగుంట పార్వతమ్మ పెద్ద కర్మకార్యక్రమానికి హాజరవుతారని, 11.30గంటలకు జిల్లా వైసిపి అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో కలసి అనంతసాగరం మండలం శంకనరగరం గ్రామంలో పర్యటిస్తారని, మధ్యాహ్నం 12.30గంటలకు నువ్వూరుపాడు సీనియర్ నాయకులు దొగ్గల నరసారెడ్డి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, మధ్యాహ్నం 1.30గంటలకు చేజర్ల మండలం మడపల్లిలో వైసిపి నాయకుడు మాలకొండారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరవుతారని, 3.30గంటలకు ఏఎస్‌పేట మండలం శ్రీకొలను లో వైసిపి నాయకులు అంబవరపు కోటిరెడ్డి సోదరి, మాజీ సర్పంచ్ జయమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శిస్తారని, సాయంత్రం 4.30గంటలకు సంగం మండలం చెన్నవరప్పాడు వైసిపి నాయకులు కొండాయ్య మాతృమూర్తి కోటమ్మఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారన్నారు. అనంతరం నెల్లూరులోని మేకపాటి నివాసానికి చేరుకుంటారని వారు తెలిపారు.

## సమగ్ర పోషక పదార్థ యాజమాన్య పద్ధతులు పాటించాలి



**వింజమూరు, అక్టోబర్8ప్రభాతవార్త:** రైతులు ఆధునిక వ్యవసాయంలో సమగ్ర ఎరువుల పోషక పదార్థాలను వినియో గించి అధిక దిగుబడులను పొందాలని వింజమూరు వ్యవసాయ శాఖాధికారి శివనాగేంద్రప్రసాద్ పేర్కొ న్నారు. మంగళవారం మండలంలోని ఊటుకూరు, కాటేపల్లి పంచాయతీ పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయా రైతు శిక్షణా కేంద్రాల్లో సమావేశమై రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను, పంటలకు ఆశించిన తెగుళ్ళను గురించి తెలుసుకున్నారు. అనంతరం రైతులు సాగుచేస్తున్న పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర ఎరువుల పోషక పదార్థాలను వాడడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని, వ్యవసాయ ఎరువులను వాడడం వలన అధిక దిగుబడులు పొందవచ్చని, రసాయనిక ఎరువులు వాడడం వలన భూములు, జలాశయాలు, భూగర్భజలాలు కలుషిత మవుతున్నాయని, మానవుడు సాగుచేస్తున్న పంటలు మేలుకన్నా కీడు ఎక్కువగా ఉంటుందన్నారు. సేంద్రీయ ఎరువులు, రసాయనిక ఎరువులు సమతుల్యంలో వాడితే అటు పంటలకు, ఇటు మానవులకు లాభదాయకమన్నారు. పంటల్లో అధికదిగుబడి సాధించాలంటే భూమినుండి అన్ని పోషకపదార్థాలు సమపాళ్ళలో అందాలన్నారు. నత్రజని, భాస్వరం, పొటాషియం, రసాయనిక ఎరువుల రూపంలో అందుతాయన్నారు. ద్వితీయశ్రేణి పోషకపదార్థాలు సున్నం, మెగ్నీషయం, గంధకం, సూక్ష్మపోషకాలు జింక్, రాగి, ఇనుము, మాంగనీస్, బోరాన్ తదితరాలు తక్కువగా వేయాలన్నారు. సేంద్రీయ ఎరువులు భూమిలోని సేంద్రీయ పదార్థాల శాతాన్ని గణనీయంగా పెంచేందుకు తోడ్పడతాయన్నారు. సేంద్రీయ పదార్థాలైన భూమిలోని కర్బనం, నత్రజని పదార్థాలను సమతుల్యం చేయడానికి, తేమశాతాన్ని పెంచడానికి, బ్యాక్టీరియా, అల్పపోషక పదార్థాలను అందిస్తాయన్నారు. రైతులు సమగ్ర పోషయ యాజమాన్యం ద్వారా భూసారం, సాగునీటి పరిక్ష చేయించుకోవాలన్నారు. భూసార పరిక్షల్లో తేలిన ఆధారంగా ప్రస్తుతం సాగుచేసిన పంటలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన పోషకపదార్థాలను వేసుకోవచ్చన్నారు. మాగాణి భూముల్లో పచ్చిరొట్ట ఎరువులు, వీటివలన సూక్ష్మజీవులు విస్తారంగా వృద్ధి చెంది భూసారం పెరుగుతుందన్నారు. అలాగే భూమిని గుల్లపరచి నీరు, గాలి వేగంగా అందుతాయన్నారు. రైతులు వ్యవసాయ శాఖ అందిస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ అధిక దిగుబడులను పొందాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఇఓ గాలి మనోహర్, విఎఎ నిఖిత, సిబ్బంది, సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పల్లె పండుగను విజయవంతంగా నిర్వహించాలి



**వింజమూరు, అక్టోబర్8ప్రభాతవార్త:** గ్రామాల్లో అభివృద్ధి పనులు శరవేగంగా జరగాలని, పంచాయతీల్లో నిధుల సమస్యలు లేకుండా చూడా లని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిడి గాయత్రీదేవి, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ సుభాన్, టెక్నికల్ అసిస్టెంట్‌లు లో పాల్గొన్నారు. ఈసందర్భంగా గాయత్రీదేవి మాట్లాడుతూ గ్రామసభల్లో తీర్మానించిన 30వేల పనులకు 4,500కోట్లు నిధులు ఖర్చుచేయనున్నట్లు తెలిపారు. 3వేల కిలోమీటర్ల సిసిరోడ్లు, 500కిలోమీటర్ల తారురోడ్ల ను ఈనెల 14వ తేదీ నుండి పల్లె పండుగ కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టనున్నట్లు ఆమె తెలిపారు. గత నెలలో 13,326పంచాయతీల్లో ఆమోదించిన పనులను ప్రారంభిస్తారన్నారు. గ్రామసభల కొనసాగింపుగా పల్లెపండుగ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి గ్రామానికి మంజూరైన పనులకు భూమిపూజ చేసి ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. వ్యవసాయ కుంటలు, పశువుల శాలలు, ఇంకుడుగుంటల నిర్మాణాలను కూడా చేపడతారన్నారు. రాష్ట్రముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆశయాలకనుగుణంగా జాతీయ ఉపాధిహామీ సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కోవూరు ప్రజలకు వరం



**కోవూరు, అక్టోబర్8 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గాన్ని క్యాన్సర్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కంకణం కట్టుకున్నారని మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి తెలిపారు. కోవూరులోని తాలూకా కార్యాల య ప్రాంగణంలో మంగళవారం జరుగుతున్న క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకోవాలంటే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వీపీఆర్ ఫౌండేషన్, సిమ్స్ ఆధ్వర్యంలో ఈ స్క్రీనింగ్ టెస్టులను ఉచితంగా చేయిస్తున్నారన్నారు. అటువంటి ఎమ్మెల్యే దొరకడం కోవూరు ప్రజల అదృష్టమన్నారు. గురువారం వరకు ఈ రోజ్ వాహనం ఇక్కడే ఉంటుందని, ఈ రెండు రోజుల పాటు కోవూరు ప్రజలు దీనిని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ స్క్రీనింగ్ టెస్టుకు వచ్చే వారికి, ఆరోగ్య సిబ్బందికి వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా మంచి భక్షజనం కూడా అందించేలా ఎమ్మెల్యే దృష్టి పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు బెల్లంకొండ విజయకుమార్, తదితరులు ఉన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీస్‌దాడి; అదుపులో ముగ్గురు.

**కలిగిరి, అక్టోబర్08, యప్రభాతవార్త;** కలిగిరి మండలం కుమ్మరకొండూరు పొలాలల్లో పేకాట స్థావరంపై దాడిచేసి ముగ్గురిని కలిగిరి పోలీసులు యఅదుపులోకి యతీసు కున్నారు. కలిగిరి యస్ఐ తెలిపిన వివరాల మేరకు కుమ్మర కొండూరులో పేకాటలు జరుగుతున్నట్లు కచ్చితమైన సమాచారంరావడంతో పోలీస్ శిబ్బందితో వెళ్లి దాడి చేయడం జరిగిందన్నారు. పోలీసులు వస్తున్న విషయంతెలుసుకొని కొందరు పారిపోగా ముగ్గురు పోలీసులకు దొరికినట్లు తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకొని కేసునమోదుజేసినట్లు యస్ఐ ఉమాశంకర్ తెలిపారు.



**డాక్యుమెంటు పోయినది**

చల్లా వెంకటరత్నమ్మ తండ్రి చిన్న వెంకటేశ్వర్లు అనే నేను అల్లూరు నుండి నా స్వగ్రామం నార్త్ ఆములూరు కు 12 ఏప్రిల్ 2024 తేదిన ఆటోలో ప్రయాణిస్తుండగా నాకు చెందినట్టి అల్లూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో నా పేరున రిజిస్టర్ అయిన నెంబర్ 721/2017 గల దస్తావేజును పోగొట్టుకోవడం జరిగినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 7675874708

## నర్సింగ్ కళాశాల యాజమాన్యం, విద్యార్థినులతో ఆర్డీవో చర్చలు విద్యార్థినుల సర్టిఫికేట్లు ఇవ్వాలని ఆర్డీవో ఆదేశాలు



**కావలి, అక్టోబరు 8 ప్రభాతవార్త :** కావలి సమీపంలోని శ్రీ సాయి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కళాశాల యాజమాన్యం, నర్సింగ్ విద్యార్థినులతో మంగళవారం కావలి ఆర్డీవో వంశీకృష్ణ చర్చలు జరిపారు. కళాశాల యాజమాన్యం, నర్సింగ్ విద్యార్థినుల సమస్యల్ని తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థినులకు వెంటనే సర్టిఫికేట్లు ఇవ్వాలని కావలి ఆర్డీవో యాజమాన్యాన్ని ఆదేశించారు. కళాశాల యాజమాన్యం వేధింపుల్ని తాళలేక నర్సింగ్ విద్యార్థినులు జిల్లా కలెక్టర్, కావలి ఆర్డీవోలను కలిసి జరుగుతున్న అన్యాయాలపై మొరపెట్టుకున్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజుల్ని మమ్మల్ని చెల్లించమని యాజమాన్యం వేధిస్తుందని ఆరోపించారు. విద్యార్థినుల ఒరిజనల్ సర్టిఫికేట్లతో పాటు పాసైన సర్టిఫికేట్లు కూడా వెంటనే ఇవ్వాలని ఆర్డీవో యాజమాన్యాన్ని ఆదేశించారు. దీంతో విద్యార్థినులు ఊరట చెందారు. గత నాలుగైదు రోజులుగా విద్యార్థినులు నిరసనలు వ్యక్తం చేయడం తెలిసిందే. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రావణ్, ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలకొండ శారద, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అందరి సమక్షంలో విద్యార్థినులకు సర్టిఫికేట్లు ఇవ్వాలని ఆర్డీవో ఆదేశించారు.

## ఈ క్రాప్ నమోదుతో రైతులకు ఉపయోగకరం



**కోవూరు, అక్టోబర్8 ప్రభాతవార్త :** కోవూరు మబండలంలోని పాటూరు గ్రామంలో ఈ క్రాప్ నమోదు చేసిన పలువురు రైతులకు సంబంధించిన వివరాలను మంగళవారం కోవూరు తహసీల్దార్ నిర్మలానందబాబా సూపర్ చెక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు ఈ క్రాప్ నమోదు చేసుకోవడం ద్వారా వారికి అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ఏమైనా పంట నష్టం సంభవిస్తే ఈ క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు పంట నష్ట పరిహారం తిరగి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు తప్పనిసరిగా తమ పొలాల్లో సాగు చేస్తున్న పంటలకు సంబంధించి ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు ఉన్నారు.

## విచక్షణారహితంగా రసాయనిక ఎరువులు వాడరాదు



**కోవూరు, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** రైతులు తమ పొలాల్లో దిగుబడి పెంచుకునేందుకు విచక్షణా రహితంగా పురు గుమం దులు, రసాయనిక ఎరువు లు ఎక్కువ మోతాదులో వాడడం వలన భూ ఆరోగ్య క్షీణించి వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు రైతుభరోసా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోందిలో భాగంగా రైతులకు పలు విషయాలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా పురుగుమందులు వాడడం వలన పర్యావరణ అసమతుల్యత, పురుగు మందుల అవశేషాల వలన మానవాళికి అనేక రకాలైన జన్యు సంబంధిత వ్యాధులు సోకుతున్నాయన్నారు. రసాయనిక పురుగుమందులకు ప్రత్యామ్నాయంగా జీవ నియంత్రణ పద్ధతులు, వృక్ష సంబంధ రసాయనాలు తయారు చేసుకుని తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులు సాధించవచ్చన్నారు. వరిలో విత్తన శుద్ధికి జీవామృతం తయారు చేసుకుని వాడుకోవడం ద్వారా విత్తనం ద్వారా వ్యాపించే తెగుళ్ల అరికట్టడమే కాకుండా మొలకశాతం బాగా వృద్ధి చెంది ఆరోగ్య వంతమైన నారు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ జీవామృతం తయారీకి 20 లీటర్ల నీటిలో 5 కిలోల ఆవుపేడను మూట కట్టి వేలాడదీయాలన్నారు. అందులో 5 లీటర్ల ఆవు మూత్రం, 50 గ్రాముల సున్నం, కొంచెం మట్టి కలిపి 12 గంటల సేపు ఉంచినట్లయితే తర్వాత వాటిని విత్తనాలపై చల్లి అనంతరం వత్తనం వాడుకోవచ్చన్నారు. భూమి ద్వారా వ్యాపించే తెగుళ్ల అరికట్టేందుకు సుడోమోనాస్, ట్రైకోడెర్మావిరిడి ఒక్కో కేజీ చొప్పున 90 కిలోల ఎరువులో కలిపి దుక్కిలో వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, సహజ వ్యవసాయ సమన్వయకర్త లక్ష్మీ, వ్యవసాయ సహాయకులు మౌనిక, కామాక్షి, చాద్విక, రైతులు ఉన్నారు.

## ఆయుర్వేదంలో మంచి విలువైన మందులు ఉన్నాయి



**కోవూరు, అక్టోబర్8 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆయుర్వేద వైద్యశాలలో ప్రాచీన కాలం నుంచి ఎన్నో రుగ్మతలను నయం చేసే మందులు కేవలం ఆయుర్వేదంలో ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు డాక్టర్ గంగాధర్ అన్నారు. కోవూరులోని ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదంలోఅనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే మందులు ఉన్నాయన్నారు. ఇటీవల కరోనా కాలంలో ఆయుర్వేద మందుల ద్వారా వారికి నయం చేయడమే కాకుండా వారిలో రోగనిరోధక శక్తి ఘనీయంగా పెంపుదల చేసేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ప్రస్తుతం ఆయుర్వేద వైద్యశాలలో కీళ్ల నొప్పులు, వాతం, చిన్నపిల్లలకు సంబంధించిన వివిధ రకాల వ్యాధులకు కూడా ఆయుర్వేదంలో మంచి విలువైన మందులు ఉన్నాయన్నారు. మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలకు కూడా ప్రస్తుతం ఆయుర్వేదంలో మందులు వచ్చి ఉన్నాయని, వీటిని కోవూరు ప్రజానీకం పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

